www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 20 నవంబర్ 2024
5
వైఎస్ఆర్

ఉర్దూ పాఠ్య పుస్తకాలు సరఫరా చేయండి

- విద్యా శాఖ మంత్రి లోకేష్‌కు ప్రభుత్వ విప్ మాధవి వినతి

లోకేష్‌కు వినతిపత్రం ఇస్తున్న మాధవి

ప్రజాశక్తి-కడప అర్బన్ : రాష్ట్రంలోని ఆరవ తరగతి నుంచి డిగ్రీ వరకు ఉర్దూ మీడియంలో చదువుతున్న విద్యార్థులకు ఉర్దూ పాఠ్యపుస్తకాలు అందించాలని ప్రభుత్వ విప్ మాధవి కోరారు. మంగళవారం అసెంబ్లీలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదేళ్లుగా పుస్తకాలు సరఫరా చేయడం లేదని పేర్కొన్నారు. వెంటనే సరఫరా చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విన్నవించారు.

సాగుతున్న రబీ

- ఆ..మూడింట్లోనే లోటు
- 4.0 మి.మీ అధిక వర్షపాతం
- జిల్లాలో 39.88 శాతమే సాగు

సిరి సాగులో తగ్గుదల

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో రబీ సీజన్ పరుగులు తీస్తోంది. 2024-25 రబీలో 3,53,180 ఎకరాల్లో పంటలు సాగు చేయాలనేది జిల్లా వ్యవసాయశాఖ లక్ష్యం. అక్టోబర్ ఒకటి నుంచి డిసెంబర్ ఒకటి వరకు సాగు చేయాల్సి ఉంది. నవంబర్ 19వ తేదీ నాటికి 1,37,687 ఎకరాల్లో విత్తనం పడింది. మిగిలిన 2,15,493 ఎకరాల్లో విత్తనం పడాల్సి ఉంది. ఐదేళ్ల సగటును పరిశీలిస్తే సగటున 75,394 ఎకరాల్లో విత్తనం పడింది. గతేడాది 67,171 ఎకరాల విస్తీర్ణంతో పోలిస్తే మెరుగుదల కనిపిస్తుండడం ఉపశమనం కలిగిస్తోంది. నవంబర్ మూడో వారం నుంచి డిసెంబర్ మాసం వరకు విత్తనం పడే అవకాశం ఉన్న నేపథ్యంలో సులువుగానే లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది.

ఆ..మండలాల్లోనే లోటు

ఈ ఏడాది రబీలో ఆశాజనకంగా వర్షపాతం నమోదవుతోంది. అక్టోబర్ నెలలో 132.1 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 153.7 శాతం నమోదైంది. 16.4 మి.మీ అత్యధిక వర్షపాతం నమోదైంది. నవంబర్ 61 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 44.01 మి.మీ నమోదైంది. జిల్లా వ్యాప్తంగా సగటున 4.0 మి.మీ అధిక వర్షపాతం నమోదైంది. అక్టోబర్ ఒకటి నుంచి నవంబర్ రెండవ వారం వరకు మంచి వర్షపాతం నమోదైన సంగతి తెలిసిందే. జిల్లాలోని పెద్దముడియం, తొండూరు, కలసపాడు మండ లాల్లో లోటువర్షపాతం నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. మిగిలిన 33 మండలాల్లో అధిక వర్షపాతం నమోదు కావడం ఉపశమనం కలిగించింది. ఫలి తంగా రబీ సీజన్ జోరుగా సాగుతోంది. 2024-25 ఖరీఫ్ సీజన్ లోటు వర్ష పాతం బారిన పడి నష్టపోయిన నేపథ్యంలో స్వల్ప ఉపశమనం కలిగిస్తోంది. తీరుతెన్నులను పరిశీలిస్తే 60.22 శాతం విస్తీ ర్ణంలో పంటలు సాగు కావాల్సి ఉంది.

రబీ సీజన్ జోరందుకుంది. అక్టోబర్, నవంబర్ నెలలో తుపానుల ప్రభావం కారణంగా రైతుల్లో ఉత్సాహం నెలకొంది. జిల్లాలో సగటున నాలుగు మిల్లీమీటర్ల మేర అధిక వర్ష పాతం నమోదైంది. అధిక వర్షపాతం ప్రభావం కారణంగా ఆశించిన రీతిలో 39.88 శాతం విస్తీర్ణం సాగుకు నోచుకుంది. మరో 60.22 శాతం సాగు కావాల్సి ఉంది. ఈ నెల 23 నుంచి 26 వరకు తుపాన్ నెలకొనే అవకాశాలున్న నేపథ్యంలో వర్షపాతం నమోదు ఆధారంగా మిగిలిన విస్తీర్ణంలో పంటల సాగు ఆధారపడి ఉంటుందనే వాదన వినిపిస్తోంది.

సిరి సాగులో తగ్గుదల

జిల్లాలో ఎనిమిది రకాల సిరిధాన్యాలు సాగవుతున్న సంగతి తెలిసిందే. 30,173 ఎకరాల్లో కొర్రలు, అరికెలు, సోమలు, వరిగ, ఊదలు జొన్న, రాగి వంటి సిరిధాన్యాల సాగుకు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో 3,266 ఎకరాల్లోనే విత్తనం పడింది. వీటిని మినహాయిస్తే జిల్లాలోని ప్రధాన ఆహార పంటలైన వరి 27,856 ఎకరాలు సాగు చేయాల్సి ఉండగా 686 ఎకరాలు మాత్రమే సాగుకు నోచుకుంది. బుడ్డశనగ 2,03,184 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా 1,09,317 ఎకరాల్లో, వేరుశనగ 15,402 ఎకరాలకు 1375 ఎకరాలు, మినుములు 35,644 ఎకరాలకుగానూ 18,031 ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని చేరుకుంది. మినుములు బడ్డశనగ, మినుము సాగు గణనీయ విస్తర్ణంలో విత్తడం గమనార్హం. ఈలెక్కన మినుము సాగు లక్ష్యాన్ని అధిగమించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

రబీ లక్ష్యాన్ని అధిగమిస్తాం

రబీ సాగు లక్ష్యాన్ని అధిగమిస్తాం. నేటికి 39.88 శాతం విస్తీర్ణంలో విత్తనం పడింది. మిగిలిన 60 శాతంలో పంటల సాగు కావాల్సి ఉంది. డిసెంబర్ నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని సునాయాసంగా అధిగమిస్తాం.

- ఎ.నాగేశ్వరరావు, అగ్రికల్చర్ డిఎఒ కడప.

ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని తరలించొద్దు

- సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి

ఎపిజిబి వద్ద నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-కమలాపురం

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లను సత్వరమే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి కోరారు. మంగళవారం కమలాపురంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎదుట నిరసన తెలియజేసి అనంతరం బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని కార్యాలయాలు అమరావతిలో కేంద్రీకరించాలని భావిస్తున్న నేపథ్యంలో నూతనంగా ఏర్పడబోతున్న గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కూడా అమరావతికి తరలిపోతుందన్న ఆందోళన నెలకొందన్నారు. అత్యంత కరువు ప్రాంతాల్లో రాయలసీమ లాంటి ప్రాంతాలలో పనిచేస్తున్నప్పటికీ, ఎక్కువ లాభాలు, అత్యధిక నిల్వలు, వ్యాపారంతో ప్రత్యేకంగా వెనుకబడిన వర్గా లకు రుణాలు ఇవ్వడంలో కీలకపాత్ర పోషించినటు వంటి గ్రామీణ బ్యాంక్ తరలించడం తగదన్నారు. ఈ అంశం ప్రాంత అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. మిగతా ప్రాంతాలతో పోల్చితే వెనుకబడిన రాయలసీమలో ఎటువంటి ముఖ్యమైన కార్యాలయాలు, సంస్థల కార్యాలయాలు లేకపోవడం బాధాకరమన్నారు. బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగేలా సిఐటియు తమవంతుగా అధికారులతో ప్రజా ప్రతినిధులతో రాయబారాలు నడిపి బ్యాంకు తరలించకుండా కడపలోనే ఉండే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సుబ్బరాయుడు, దాదాపీర్, మాబుషరీఫ్ ముక్తియారు, షామీర్, వెంకట్, శీను, రామాంజనేయులు, చౌడయ్య, రాజేషు, వెంకటేశు పాల్గొన్నారు

కడప అర్బన్ : ప్రభుత్వం రాయలసీమలోని ప్రధాన కార్యాలయాలు అమరావతికి తరలించడానికి సన్నహకలు చేస్తుందని, అందులో భాగంగా కడప కొప్పర్తిలోని ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం అమరావతికి తరలించాలని నిర్ణయిస్తున్నారని ఇది దారుణమని, ఇటువంటి తరలింపు చర్యలు ఆపాలని, పాలకులు ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యాలయాలు అమరావతికి తరలింపు చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు కల్పించాలంటే పరిశ్రమలైనా ఉండాలని, ఉద్యోగ,ఉపాధి కల్పించే ప్రభుత్వ కార్యాలయాలైనా ఉండాలన్నారు. ఇప్పటికే జిఒ నంబర్ 50 తీసుకువచ్చి ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్‌ను అమరావతికి తరలించారన్నారు. మళ్ళీ తక్కువ సమయంలోనే కడప కేంద్రంగా ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని కూడా అమరావతికి త్వరలో తరలిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రాంత వివక్షత మానుకోవాలని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రధాన కార్యాలయాలు తరలింపు చర్యలు ఆపాలని, ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో నగర కన్వీనర్ విజయ్, నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

'ఉక్కు' పనులు వెంటనే ప్రారంభించాలి : సిపిఎం

సభలో మాట్లాడుతున్న రామమోహన్

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్

ఉక్కు పరిశ్రమ పనులు వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.రామమోహన్, బి.మనోహర్ అన్నారు. మంగళవారం సిపిఎం పట్టణ మూడవ మహాసభ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రతినిధుల మహాసభ ప్రారంభించారు. ఈ సభకు హాజరైన వారు మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ శిలాఫలకాలకే పరిమితమైందన్నారు. ఎన్నికల ముందు పాలకులు ఉక్కు పరిశ్రమ ప్రారంభిస్తామంటున్నారే గానీ ఇంతవరకు అతీగతి లేదని పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి కోసం రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. గండికోట నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. పాలక ప్రభుత్వాలు విద్యుత్ ట్రూ అఫ్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేస్తున్నారని చెప్పారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పనిచేస్తుందన్నారు. ఈ మహాసభలో మూడేళ్ల కాలంలో పార్టీ చేసిన పోరాటాల ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎం పట్టణ నూతన కార్యదర్శి జి.ఏసుదాసు, కమిటీ సభ్యులుగా ఎ.వినయ్ కుమార్, డి.విజయ్, వై.నరేంద్ర, కె.కుమార్, హుస్సేన్ వలి, రాజు, సభ్యులుగా వై.అబ్రహం, కమాల్‌బాషా, దివాకర్, మోష, మన్సూర్, దస్తగిరి, రమేష్, విజయ్‌ను ఎన్నుకున్నారు.

అల్ షిఫా రఫీని సన్మానిస్తున్న మహిళలు

ఘనంగా పురుషుల దినోత్సవం

ప్రజాశక్తి-కడప అర్బన్

నగరంలోని పాత రిమ్స్‌లోని అల్‌షిఫా కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కడప, అన్నమయ్య జిల్లా నుంచి వివిధ సేవా కార్యక్రమం నిర్వహించేదే ఎన్‌జిఒ ప్రతినిధులను సత్కరించారు. జూన్‌కారిష్టా, కెకెఆర్, ఎస్ఆర్‌పి అల్‌షిఫా సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కెకెఆర్ అధ్యక్షులు తారీక్, ఎస్ఆర్‌పి అధ్యక్షులు ప్రదీప్, ఎస్.మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మూడేళ్లుగా అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన చాలమంది పాల్గొని వారి అనుభవాలను పంచుకున్నారు. పురుషుల హక్కులను కాపాడాలని బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. న్యాయవాది పర్వీన్‌నాజ్, ఉదయశ్రీ, సైకాలజిస్ట్ సునీత, టిడిపి నాయకులు మన్సూర్ అలీఖాన్, జన వికాస్ సేవా సమితి అధ్యక్షులు తాహిర్, కెకెఆర్ తారిక్, డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి పాల్గొన్నారు.

24న నెలనెలా సీమ సాహిత్యం

ప్రజాశక్తి-కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 138వ సదస్సును ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ 138వ సదస్సులో 'మధురాంతకం రాజారాం జీవితం-సాహిత్యం' అనే అంశంపై కడప ప్రభుత్వ పురుషుల కళాశాల తెలుగుశాఖాధ్యక్షులు డాక్టర్ కె.ఎన్.సుందరేశ్వర రావు ప్రసంగిస్తారని తెలిపారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కడప

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆధ్యాత్మికంగా ఎదగాలని బ్రదర్ పి.రవితేజ అన్నారు. మంగళవారం ప్రకాష్ నగర్‌లోని రక్షణ మినిస్ట్రీస్ పాస్టర్ అబ్రహం ప్రిన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి యువకులు ప్రతి ఒక్కరూ పాఠ్య పుస్తకాలతో పాటు దైవభక్తిలో ఎదగాలన్నారు. చెడుకు దూరంగా ఉండి తల్లిదండ్రులను, పెద్దలను గౌరవిస్తూ విద్యావంతులై, నీతి మార్గంలో నడుస్తూ ఆధ్యాత్మికంగా ఎదగలన్నారు. కార్యక్రమంలో సంఘ సేవకులు మణెమ్మ, పాస్టర్ అబ్రహం ప్రిన్స్, పాస్టర్లు జాన్సన్, అబ్రహం, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలి

ప్రజాశక్తి - కడప

జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని కలెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ బోర్డు రూమ్ హాలులో ఆకాంక్ష జిల్లాల ఆశయసాధనలో భాగంగా జిల్లాలో కార్యాచరణ, ప్రగతిపై అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతీ ఆయోగ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. జిల్లాను ఎంపిక చేశారని తెలిపారు. అన్ని శాఖల పరిధిలో కొరత ఉన్న సౌకర్యాలు, సదుపాయాలు, అవసరాలను ఎప్పటికప్పుడు సంపూర్తి చేయాలన్నారు. అందు కోసం ప్రతి ఒక్కరూ ఇన్నోవేటీవ్‌గా ఆలోచించాలన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఒ నాగరాజు, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ అధికారిని శ్రీలక్ష్మి, సిపిఒ వెంకటరావు, ఎల్‌డిఎం జనార్ధన్, ఎపిఎంఐపి పీడీ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించిన 'గురుకుల' విద్యార్థులు

ప్రజాశక్తి-కడప అర్బన్ : ఈనెల 13 నుంచి 15 వరకు జరిగిన జోనల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ గురుకుల పాఠశాల విద్యార్థులు రాణించాలని కడప గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మాధవి తెలిపారు. మంగళవారం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన వారు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని చెప్పారు. జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలో బాల, బాలికల స్పోర్ట్స్ మీట్ కడప గురుకుల పాఠశాలలో నిర్వహించారని పేర్కొన్నారు. 4x100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో కడప గురుకుల పాఠశాల, కళాశాల నిలచిం దని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు బి.హిందూ, వినీల, వరలక్ష్మి, అక్షయ, ప్రథమ స్థానంలో నిలిచి సర్టిఫికెట్స్, బంగారు పతకాలు, డిస్కస్ త్రోబాల్‌లో మూడవ స్థానం కాంస్య పతకం పి.వినీల సాధించినట్లు, పీడీలు కిరణ్మయి, ఎం.భారతి తెలిపారు. రాయలసీమలోని అన్ని పాఠశాల పీడీలు, జోనల్ గేమ్స్ పీడీ నాగమణి, డిసిఒలు పాల్గొన్నారు.

వారసత్వ సంపదలో దేశంలోనే మేటిగా కడప

ప్రజాశక్తి-కడప అర్బన్

వారసత్వ సంపద విషయంలో వైఎస్సార్ జిల్లా దేశంలోనే మేటిగా నిలుస్తోందని ప్రముఖ చరిత్రకారులు ఆచార్య జి.సాంబశివారెడ్డి అన్నారు. ప్రపంచ వారసత్వ వారోత్సవాల ప్రారంభ సందర్భంగా మంగళవారం కడప నగరంలోని పాత కలెక్టరేట్ ఆవరణలోగల ఇంటాక్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మన జిల్లాలో ఉన్నన్ని వారసత్వ ప్రదేశాలు, సంపద మరెక్కడా లేవని స్పష్టం చేశారు. వాటిని కాపాడు కోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. కడప పెద్దదర్గా మూలాలు ప్రకాశం జిల్లాలో ఉన్న విషయం మనకు అపురూపమైన సంపదగానే భావిస్తున్నామన్నారు. ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ కలమల శాసనాలకు రక్షణ కల్పించగలిగామన్నారు. లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి కొత్త సభ్యులకు ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. సైకాలజిస్టు ఒవి రెడ్డి సభ్యత్వాన్ని పెంచడంలో ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. పూర్వ కో-కన్వీనర్ వేణుగోపాల్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సంస్థ పూర్వ కన్వీనర్ ఎస్.ఎలియాస్‌రెడ్డి, పలువురు ఇంటాక్ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దదర్గాలో వైఎస్.షర్మిల ప్రత్యేక ప్రార్థనలు

పెద్దదర్గాలో పూలచాదర్ సమర్పిస్తున్న షర్మిల

ప్రజాశక్తి - కడప

పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల మంగళవారం కడప నగరంలో ప్రసిద్ధిగాంచిన అమీన్‌పీర్ పెద్దదర్గాను దర్శించుకున్నారు. దర్గాలో షర్మిలకు దర్గా సంప్రదాయం ప్రకారం నిర్వాహకులు స్వాగతం పలికారు. ఆమె దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా ఆవరణంలో షర్మిల పూలమాల వేసి, సజ్జదా నషీన్ ఆశీర్వాదం స్వీకరించారు. రాష్ట్ర ప్రజల శాంతి, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. దర్గా పవిత్రతను గురించి ఆమె ప్రశంసిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రజల మధ్య సోదరత్వం, సఖ్యతను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. అమీన్‌పీర్ దర్గా నిర్వహించే లంగర్ (ఉచిత భోజన వసతి), ఉచిత వైద్య సేవలు పేదల కోసం చేస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రతి ఒక్కరి సంక్షేమానికి దర్గా నిర్వాహకులు తీసుకుంటున్న జాగ్రత్తలను హర్షించారు. ఈ సందర్శనలో సూఫీ సంతుల జీవన గాథలు, వారి త్యాగాలు, మానవత్వం గురించి మాట్లాడారు. అందరూ ఈ ఆదర్శాలను తమ జీవితాల్లో పాటించాలని సూచించారు. మనసులో మానవత్వం, మత సామరస్యానికి మించినదేమీ లేదని తెలిపారు. ఈ పవిత్ర స్థలం అందరికీ ఆధ్యాత్మికతను పెంపొందించి, సమాజం కోసం సేవ చేసేందుకు ప్రేరణగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఎన్.డి.విజయ జ్యోతి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు అఫ్జల్‌ఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీఖాన్, కడప అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బండి జకరయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్, పులివెందుల, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, కమలాపురం, కడప నియోజకవర్గాల సమన్వయకర్తలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

ప్రజాశక్తి-కడప

అధునాతన పరికరాల పనితీరును విద్యార్థి దశలోనే తెలుసు కోవడం ద్వారా విద్యా ర్థులలో పరిశోధనా నైపు ణ్యాలను పెంపొం దించ వచ్చని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ తెలిపారు. జంతుశాస్త్ర శాఖ ఆధ్వర్యంలో డిబిటి స్టార్ ప్రోగ్రాంలో భాగంగా రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైవీయూ జంతుశాస్త్రం శాఖ సహ ఆచార్యులు డాక్టర్ ఎన్.వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ మానవ పరిణామ క్రమంలో జన్యువుల ప్రాముఖ్యత జన్యుల అనువంశికత విధానం, ఎపి జెనెటిక్స్ ఎపి జీనోమ్, జెన్యు శాస్త్రం, ఎపి జెనిటిక్స్ మధ్య తారతమ్యాలు డిఎన్ఎ రూపాంతరాలు జన్యు వలయం వివిధ అంశాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఆర్ట్స్ కళాశాల బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ పి.కల్పన విద్యార్థులకు ప్లాస్మిడ్ ఐసోలేషన్ విధానాన్ని ప్రయోగ పూర్వకంగా చేసి విద్యార్థులతో చేయించారు. విభాగాధిపతి డాక్టర్ పి.రవిశేకర్ మాట్లాడుతూ వర్క్‌షాప్ ప్రాముఖ్యతను వివరిస్తూ అధునాతన పరికరాల యొక్క విధి విధానాలు తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు ఉన్నత విద్యలో మంచిగా రాణించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో డిబిటి స్టార్ స్టేటస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ వై.సావిత్రి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రమేష్, అకడమిక్ కో-ఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ రామచంద్రయ్య, డాక్టర్ నాగేంద్ర, మహేష్, అపర్ణ, డాక్టర్ పి.శశిదేవి, డాక్టర్ శ్రీనిత, డాక్టర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన : వైసిపి

ప్రజాశక్తి - కడప

రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని వైసిపి కడప జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష అన్నారు. కడప సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న వైసిపి నేత రవీందర్‌రెడ్డిని మంగళవారం వారు పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా వైసిపి నేతలపై అక్రమ కేసులు ప్రభుత్వం బనాయిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. అక్రమ కేసులు పెట్టిన అధికారులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, నాయకులు సునీల్ కుమార్ పాల్గొన్నారు.

సీమ చిన్నోడు 'పులికంటి' : 'మూల'

ప్రజాశక్తి-కడప అర్బన్

రాయలసీమ చిన్నోన్ని రాళ్ల మద్దె బతికే వాన్ని అంటూ చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు వేల సభా వేదికల్లో గొంతెత్తి పాడి అందరి మన్ననలు అందుకున్న ప్రజ్ఞాశాలి పులికంటి కృష్ణారెడ్డి అని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో జిల్లా రచయితల సంఘం పులికంటి 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ నటుడిగా, రచయితగా, కవిగా, నాటక కర్తగా, బుర్రకథ గాయకుడిగా పులికంటి బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మధురకవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, కవి రామాంజనేయులు, విశ్రాంత హిందీ అధ్యాపకులు, పరిశోధకులు కల్లూరు బాల ఎల్లారెడ్డి, రచయిత జ్యోతి జార్జ్ కళాకారులు మందల మురళి, బ్యాంకు గంగయ్య,బాల ఓబయ్య, పట్నం సుబ్బరాయుడు, శివరాం పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మురళీమోహన్

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-కడప : రక్తదానం ప్రాణదానంతో సమానమని కెనరా బ్యాంకు రీజనల్ మేనేజర్ కె.మురళీమోహన్ అన్నారు. కెనరా బ్యాంక్ 119వ వ్యవస్థాపక దినోత్సవంలో భాగంగా బ్యాంక్ వద్ద మంగళవారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ దేశంలో 4వ అతిపెద్ద బ్యాంకైన కెనరా బ్యాంక్ 119వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో దేశవ్యాప్తంగా బ్యాంకు వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉచిత రక్తదాన శిబిరంలో 119 మంది బ్యాంకు సిబ్బంది, బ్యాంకు వినియోగదారులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారని తెలిపారు. ఈ ఉచిత రక్తదాన శిబిరం నుండి సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ హాస్పిటల్, రిమ్స్ వారికి అందించామని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని రిమ్స్ డైరెక్టర్ రాజేంద్ర పర్యవేక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్లు ఎస్.రమేష్, విలియం కుమార్, ఎల్‌డిఎం జగన్నాథం పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు నాణ్యమైన విద్య అవసరం

ప్రజాశక్తి-కడప అర్బన్ : మహిళా సాధికారతకు నాణ్యమైన విద్య అవసరమని ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీం బాషా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతకు అక్షరాస్యత స్థాయి, అవగాహన పెరగడంతో సమాజం విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించిందని పేర్కొన్నారు. స్టెప్ సిఇఒ సాయి గ్రేస్ మాట్లాడుతూ మేధోశక్తిలో పురుషులు కన్న మహిళల్లోనే ఎక్కు వగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్త అసంతమ్మ మాట్లాడుతూ కుటుంబంలో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం అంతా అభివృద్ధిలోకి వస్తుందని తెలిపారు. సఖి సెంటర్ అశ్విని మాట్లాడుతూ గృహ హింసే కాకుండా మహిళలపై ప్రస్తుతం వివిధ దాడులలో ఏవిధంగా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. ఆర్టిస్ట్, సీనియర్ ఫ్యాకో సర్జన్ డాక్టర్ ఎస్.మాధవి మహిళా పారిశ్రామిక వేత్త అసంతమ్మ వివరించారు. నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో ఉమ్మడి కడప జిల్లాపై పరిజ్ఞానం అనే అంశంపై నగరంలోని 7వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ఒక్కొక్కరుగా ఏర్పడిన 7 గ్రూపులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఇంటాక్, కడప వారి సౌజన్యంతో, కడప ఆకాశవాణి అనౌన్సర్ గంగాధర్, మహిళా డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ డాక్టర్ సుబ్బారెడ్డి, పొలిటికల్ సైన్సు రవి శేఖర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్లు బాబ్జి, సుబ్రహ్మణ్యం, జేమ్స్, నవాబ్ జాన్, సురేష్, గ్రంథాలయ సంస్థ సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాసాచార్, మనోహర్, వెంకట రమణ, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సలీంబాషా

వరి పంటను పరిశీలిస్తున్న ఎడి చంద్రశేఖర్‌రెడ్డి

నేలకొరిగిన వరి పంట పరిశీలన

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

నెలకొరిగిన వరి పొలాలను ఎడి ఎం.చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్ సీజన్లో రైతులు దాదాపు 2,600 ఎకరాల్లో వరి సాగు చేశారన్నారు. గడిచిన రెండుమూడు రోజుల్లో కురిసిన వర్షాలకు వరి పంట కోతదశలో నేల కొరిగిందన్నారు. కొన్నిచోట్ల వర్షానికి వరి ధాన్యం మొలకలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. దేవగుడి, దానవులపాడు, ధర్మాపురం, గొరిగనూరుకు సంబంధించి రైతుల వారీగా వివరాలను సేకరించి, నష్టాన్ని అంచనా వేసే ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామని ఎడి తెలిపారు. ప్రస్తుత రైతులు మడులలో నిలిచిన వర్షపు నీటిని చిన్నచిన్న కాలువల ద్వారా బయటికి పంపాలని సూచించారు. తడిసిన ధాన్యాన్ని ఉప్పు నీటిని చిలకరించుకోవాలన్నారు. నేల వాలిన వరి పంటను కట్టలుగా కట్టాలన్నారు. ఇప్పటివరకు దాదాపు 6 గ్రామాల్లో 24 మంది రైతుల పొలాల్లో 450 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రాథమిక నివేదికలు తయారు చేశామన్నారు. నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఎడి వివరించారు.

తెగుళ్లను తట్టుకునే విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

రైతులు పంటలను సాగు చేసే సమయంలో తెగుళ్లను తట్టుకునే విత్తన రకాలను ఎంపిక చేసుకోవాలని ఏరువాక శాస్త్రవేత్త వీరయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వి రాజుపాలెంలో ఏఓ మగ్బూ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వీరయ్య మాట్లాడుతూ రబీ సీజన్లో సాగుచేసిన వేరుశనగ పంట ఆశాజనకంగా ఉందన్నారు. అక్కడక్కడ తెగుళ్లు సోకుతున్నాయని గుర్తించామన్నారు. అనంతరం మినుము, వరి పంటలను పరిశీలించారు. రైతులకు పంటల సాగులో పలు సూచనలు ఇచ్చారు. ఏఒ మాట్లాడుతూ రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఇ క్రాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో విఏఏ జెరూష, రైతులు పాల్గొన్నారు.

దువ్వూరు: మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ వరి, జొన్న, మొక్కజొన్న, పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం పాటించి, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించాలని సూచించారు. రబీ పంటలను పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం గురించి చంద్రమ్మ రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకుడు రాజేష్, యూనిట్ ఇన్‌ఛార్జ్ రవి, ఐసీఆర్‌పి సిలు ఆదిలక్ష్మి, వెంకట సురేష్, సుజాత, రమాదేవి, రైతులు పాల్గొన్నారు.

భారీ స్థాయిలో అయ్యప్ప భక్తులకు భిక్ష

అయ్యప్ప భక్తులకు భిక్ష వడ్డిస్తున్న హరినాథ్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక వైసిపి నాయకులు కొమ్మెర హరినాథ్ మంగళవారం శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో దాదాపు 700 మందికిపైగా అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ముందుగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ ప్రతి ఏటా అయ్యప్ప భక్తులకు తనవంతుగా ఏదోక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో హరినాథ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - వేంపల్లె

చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందినట్లు ఆర్కేవ్యాలీ ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి గండిలో ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. స్థానికులు వివరాలు ఇలా ఉన్నాయి.. గుర్తు తెలియని వృద్ధురాలు రాత్రి 8 గంటల సమయంలో పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద చుట్టూ ప్రదర్శనలు చేస్తుండగా ఉన్నట్లుండి ఫిట్స్ రావడంతో అక్కడికక్కడే కింద పడిపోయింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా, స్థానికుల సహకారంతో వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగా మృతి చెందింది. ఆర్కేవ్యాలీ ఎస్ఐ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. వివరాలు ఎవరికైనా తెలిసి ఉంటే ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి

ఒంటిమిట్ట : కార్మికులను సన్మానించిన ఎంపిడిఒ, అధికారులు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

ఎంపిడిఒ సోమశేఖర్, సెక్రటరీ సుధాకర్ ఆధ్వర్యంలో మంగళ వారం సాయంత్రం ఒంటిమిట్ట సచివాలయంలో ప్రపంచ టాయిలెట్ దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సోమశేఖర్, సెక్రటరీ సుధాకర్ టాయిలెట్ క్లీనర్ వర్కర్స్‌కు ఐదు మందికి ఒకొక్కరికి 25కేజీలు సన్న బియ్యం ఇచ్చి, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాయిలెట్లను శుభ్రం చేస్తూ ప్రజలకు అనారోగ్యం కలగ కుండా ఎంతో సేవ చేస్తున్న వీరికి ఎంత సత్కారం చేసినా, ఏమి బహు మానం ఇచ్చినా తక్కువేనని పేర్కొన్నారు. కొత్త మాధవరం సచివాలయంలో కూడా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు వెంకటసుబ్బయ్య, గంగమ్మ, సుబ్బమ్మ, అరుణమ్మ, ఓబుళమ్మ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సింహాద్రిపురం : ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్లు (టాయిలెట్) నిర్మించుకుని, వినియోగించుకోవాలని ఈవోపిఆర్‌డి పద్మనాభరెడ్డి సూచించారు. సింహాద్రిపురంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ సందర్భంగా మంగళవారం శానిటేషన్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. బహిరంగ మల విసర్జన వల్ల కలిగే దుష్ప లితాలను వివరించి, అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ శశివర్ధ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అమర్, పంచాయతీ సెక్రెటరీ వెంకటరాముడు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

చాపాడు : ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక సచివాలయంలో పారిశుధ్య కార్మికులను ఎంపిడిఓ వీరకిషోర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించే సిబ్బందికి ప్రతి ఒక్కరు గౌరవం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రులకు సన్మానం చేశారు. వారికి అవసరమైన సామగ్రి పంచాయతీ తరపున అందజేశారు. ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, సర్పంచ్ మహబూబ్ బీ, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, సలీం పాల్గొన్నారు.

దువ్వూరు : పారిశుధ్య దినోత్సవం సందర్భంగా దువ్వూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్మికులను ఎంపీడీఓ రామకృష్ణయ్య ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఖాజీపేట : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, మరుగుదొడ్ల వినియోగంతో వ్యాధులు దూరం అవుతాయని ఎంఇఒ నాగ స్వర్ణలత పేర్కొన్నారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సార్డ్స్, గ్రామాలయ ఆధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 నాగరాజు మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన ద్వారా డయేరియా సంక్రమిస్తుందని వివరించారు. అనంతరం పాఠశాలలో చెన్నమ్మ, వరలక్ష్మిదేవిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, ఉపాధ్యాయురాలు ఉమాదేవి, డిబీసీఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణువర్ధన్, వాలంటీర్ ఉపేంద్ర పాల్గొన్నారు.

పెద్దముడియం : ప్రపంచ టాయిలెట్ దినోత్సవ సందర్భంగా మండలంలోని పెద్దపసుపులలో మంగళవారం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను ఎంపీడీవో శంషాద్ భాను సన్మానించారు. ఇఒపిఆర్‌డి విజయభారతి, పంచాయతీ కార్యదర్శి బషీర్ బాషా, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ముద్దనూరు : పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికులు స్వచ్ఛ సేవకులని ఎంపిడిఒ ముకుందారెడ్డి అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం నల్లబల్లె గ్రామ సచివాలయంలో ఎంపిడిఒ ఆధ్వర్యంలో సర్పంచ్ విజయలక్ష్మి గ్రీన్ అంబాసిడర్లు రామసుబ్బమ్మ, సుబ్బారాయుడును సన్మానించారు.

చింతకొమ్మదిన్నె : మండల పరిధిలోని బుసిరెడ్డిపల్లి సచివాలయంలో వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లను ఎంపీడీవో కుళాయి బాబు ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లకు బియ్యం ప్యాకెట్‌తోపాటు కొన్ని నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి వెంకటసుబ్బారెడ్డి, ఏఈఈ రవీంద్రారెడ్డి, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమాజ సేవే కటాక్షం ఫార్చ్యూన్ సొసైటీ లక్ష్యం

- సొసైటీ డైరెక్టర్ వి.ప్రతాప్‌కుమార్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

సమాజ సేవ చేయడమే కటాక్షం ఫార్చ్యూన్ సొసైటీ లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆ సంస్థ డైరెక్టర్ విప్రతాప్ కుమార్ తెలిపారు. వి.ప్రతాప్‌కుమార్ మంగళవారం 'ప్రజాశక్తి'తో మాట్లా డుతూ 2007 ఏప్రిల్‌లో ఏలూరులో తమ కటాక్షం ఫార్చ్యున్ సొసైటీని ఏర్పాటు చేశామ న్నారు. నాటి నుంచి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 28 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా మందులు అందజేశామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల ప్రజలు నివసి స్తున్న ప్రాంతాల్లోనే సామాజిక కార్యక్ర మాలు చేపడతున్నామన్నారు. జైళ్లలో ఖైదీలకు సైతం వైద్య సదుపాయాలు అందించామన్నారు. తమ సొసైటీ ద్వారా 20వేల మందికి ఉచిత వైద్య పరీక్షలు చేయించామన్నారు. పూర్తిగా సొంత నిధులతో తమ తల్లి పేరు మీద సొసైటీని ఏర్పాటు చేసి మా అన్న ఫౌండర్ కీర్తిశేషులు రిటైర్డ్ ఎస్‌పి విపర్తి ప్రేమకుమార్ ముందుకు నడిపి స్తూ.. ఇటీవల కాలంలో భగ వంతుని చెంతకు చేరార న్నారు. హైదరాబాదు, మచిలీ పట్నం, ఏలూరు ప్రాంతాలకు చెందిన ప్రముఖ వైద్యులు తమ వైద్య శిబిరాలకు విచ్చేసి సేవలు అంది స్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, చిత్తూరు, అనంతపురం జిల్లాల తోపాటు వైఎస్ఆర్ కడప జిల్లాలో కూడా పలు సేవా కార్యక్ర మాలు నిర్వహించామన్నారు. వాటిల్లో దేవగుడిలో మెడికల్ క్యాంపు నిర్వహిం చామన్నారు. స్కూల్స్, కళాశాలలు, హాస్టల్స్, ఓల్డేజ్ హోమ్‌ల్లో తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ప్రజా సంక్షేమం, సామాజిక సేవను దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్తామని వి.ప్రతాప్‌కుమార్ తెలిపారు.

రాజకీయ అవగాహన, సేవాభావం పెరగాలి

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

విద్యార్థుల్లో రాజకీయ అవగాహన, సేవా భావం పెరగాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తవ్వా సురేష్ అన్నారు. పట్టణంలో డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన షిర్డిసాయి జూనియర్ కళాశాల క్రికెట్ జట్టుకు ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు ఉషారాణి, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ తవ్వా సురేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల్లో, విద్యార్థుల్లో చదువుతోపాటు రాజకీయ అవగాహన పెరగాలన్నారు. సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని, సేవా భావం అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్న లోపాలను సరిచేసేందుకు సిద్ధపడి దేశాన్ని మరింత ఉన్నంతంగా నిలపాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా

విజేతగా నిలిచిన జట్టుతో డివైఎఫ్ఐ, జెవివి నాయకులు

ముందుండి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. బహుమతుల ప్రదాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శివారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్, ఇన్నర్ వీల్ సభ్యులు పొన్ను లక్ష్మిదేవి, డివైఎఫ్ఐ నాయకులు విశ్వనాథ్, శివ, వినయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి సహకరించాలి

- సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మైదుకూరు (చాపాడు)

సహకార సంఘాల అభివృద్ధికి సభ్యులు సహకరించాలని ప్రొద్దుటూరు సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. 71వ అఖిలభారత సహకార వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మైదుకూరు రైతు సేవా సహకార సంఘం బ్యాంక్ ఆవరణలో సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా మరి కొంతమందికి రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీర్ఘకాలిక రుణాల ద్వారా ఉపాధి మార్గాలను ఎంచుకోవచ్చునారు. అనంతరం సభ్యులచే సహకార ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఎం.ప్రభాకర్ రావు, డిసిసి బ్యాంక్ మేనేజర్ టి.వెంకటసుబ్బారెడ్డి, మదర్ థెరీస్సా స్వయం సహాయక సంఘం అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, బ్రాంచ్ సూపర్వైజర్ తేజదీప్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిరుపయోగంలో ఉన్న వాటర్ ట్యాంక్‌కు మోక్షం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండల కేంద్రంలోని జింకల నగర్‌లో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్‌కు మోక్షం లభించింది. సమస్య పరిష్కారం కోసం గతంలో సిపిఎం నాయకులు ట్యాంక్ వద్ద నిరసన చేపట్టారు. స్పందించిన అధి కారులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఎంపీడీవో ఆధ్వర్యంలో బోర్ వేయించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి సునీల్‌కుమార్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ట్యాంక్ వద్ద బోర్ వేయించే కార్యక్రమంలో ఎంపీడీవో వెంగముని రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు, గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల కోసం భూముల పరిశీలన

ప్రజాశక్తి - ముద్దనూరు

పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం భూమి బదలాయింపు, అభ్యంతర పత్రం కోసం దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ వరద కిషోర్‌రెడ్డి తెలిపారు. ఆ మేరకు మంగళవారం జమ్మలమడుగు ఆర్డీఒ సాయిశ్రీ ఉప్పలూరు, చిన్న దుద్యాల, మంగపట్నం గ్రామాల భూములు పరిశీలించారు. మంగపట్నం గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 1101 విస్తీర్ణం 0.50 సెంట్లలో, చిన్నదుద్యాల గ్రామ పొలంలోని సర్వే నంబర్ 207/బి విస్తీర్ణం 0.33 సెంట్లలో, ఉప్పలూరులో సర్వేనెంబర్ 243-1 విస్తీర్ణం 0.30 సెంట్లు భూమిలో పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం పరిశీలించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ యశోవర్ధన్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ సేవలు సద్వినియోగం చేసుకోండి

- పులివెందుల మెయిన్ శాఖ సీనియర్ మేనేజర్ శ్రీధర్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పులివెందుల మెయిన్ శాఖ సీనియర్ మేనేజర్ శ్రీధర్ కోరారు. వేముల మండలం ఎద్దులయ్యేని గ్రామంలో ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత సదస్సు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకులో అన్ని డిజిటల్ సేవల సౌకర్యం ఉందన్నారు. రూపే కార్డ్ సదుపాయం కూడా ఉందన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు ఉన్నాయన్నారు. ఏ బ్యాంకు ఖాతాదారుడైన తమ బ్యాంకు వ్యాపార ప్రతినిధి వద్ద ఆధార్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు జరుపుకునే అవకాశం కూడా ఉందన్నారు. ఇలా ఎన్నో ఆకర్షణమైన పథకాలు ఉన్నాయని ఆయన వివరించారు. కిషోర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులో అన్ని రకాల రుణ సౌకర్యం ఉందన్నారు.

ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

ప్రజాశక్తి- ప్రొద్దుటూరు

ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళు లర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పలు ఆటుపోట్లు ఎదురైనా, కష్టాలొచ్చిన ఎదురొడ్డి నిలిచిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నజీర్ పేర్కొన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం వన్‌టౌన్ సర్కిల్ సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్నారు. 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో నాల్గవసారి దేశ ప్రధానిగా పనిచేశారన్నారు. కాంగ్రెస్ స్థానిక నాయకులు జీలాన్ బాషా, మహబూబ్‌బాషా, ఖాజాపీర్ పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలన్నా, ఇంటింటా సౌభాగ్యం వెల్లివిరియాలన్నా కాంగ్రెస్‌తోనే సాధ్యమని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు అనిల్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఇందిరమ్మ 107వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లింగాల కాంగ్రెస్ నాయకులు శంకర్‌రెడ్డి, చక్రాయపేట నాయకులు రామాంజనేయరెడ్డి, తొండూరు నాయకులు వినోద్ కుమార్‌రెడ్డి, సింహాద్రిపురం నాయకులు అమర్నాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, అమరెడ్డి, పులివెందుల నాయకులు జయచంద్రారెడ్డి, వినయ్, సాయి పాల్గొన్నారు.

మైదుకూరు(చాపాడు) : మైదుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చాపాటి రామ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరులో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మైదుకూరు మండల కార్యాలయ సముదాయ సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, అమర్‌రెడ్డి, గోపాల్, వెంకటసుబ్బయ్య, బాబ్జి, ఏసోబ్ పాల్గొన్నారు.

ఖాజీపేట : భారతదేశ మొదట ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగస్వర్ణలత పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : భారతదేశం మొట్ట మొదటి మహిళ ప్రధాన మంత్రి ఉక్కు మనిషి, పేదరిక నిర్మూలన సృష్టికర్త ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థి సీనియర్ నేత పాముల బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ జయంతి వేడుకలు స్థానిక బీఆర్ రెసిడెన్సీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు సిటీ అధ్యక్షుడు పదముత్తం రాజేష్, మండల అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, మైలవరం మండలం అధ్యక్షులు మహేష్ నాయుడు, పెద్దముడియం మండల అధ్యక్షులు రషీద్, మాజీ ఎస్సీ సెల్ ప్రకాశం మర్రి, ఎస్సీ సెల్ మాజీ జనరల్ సెక్రటరీ వెంకట స్వామి పాల్గొన్నారు.

గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - మైదుకూరు(చాపాడు)

మైదుకూరు శాఖ గ్రంథాలయంలో మంగళవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్రంథాలయ సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. అన్ని వర్గాల వారికి అవసరమైన పుస్తకాలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. వారోత్సవాల్లో చివరి రోజు బుధవారం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. పాఠకులు పాల్గొన్నారు.

చాపాడు : చాపాడు శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం గ్రంథాలయ అధికారి జె శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఏకైక మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని కొనియాడారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు బుధవారం గ్రంథాలయ వారోత్సవాల చివరి రోజు విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సచివాలయ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

వేముల : స్థానిక శాఖ గ్రంథాలయం వద్ద 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముందుగా మంగళవారం వారోత్సవాల్లో మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముందుగా భారతదేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, భార్గవి, గంగాభవాని, పాఠకులు సమీర్, శ్రీనివాసులు, మహమ్మద్ వలి, లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలో గంగా పూజిత, సానియా, భాను, సుభాషిని.. ముగ్గుల పోటీలో పార్వతి, వాణి, మౌనిక..చిత్రలేఖనం పోటీలో గంగా మోహన్, మెహర్ విజేతలయ్యారు.

వేముల : ముగ్గులు వేస్తున్న బాలికలు

చింతకొమ్మదిన్నె : శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో హిందీ పండిట్ శోభారాణి మన తొలి మాజీ మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సహాయ ప్రధానో పాధ్యాయులు గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో 8,9,10 తరగతి విద్యార్థులకు 'గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు' అనే అంశంపై పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఇబ్రహీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చక్రాయపేట : స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవాలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి రాజశేఖర్ పేర్కొన్నారు. కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ గౌస్ ప్యారీ ఆధ్వర్యంలో కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముందుగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముగ్గులు పోటీలలో న్యాయ నిర్ణేతగా చక్రాయపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజులు విజేతలను ప్రకటించారు.

వల్లూరు : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా వేదాల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు బి. మంజుల ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయురాలైన ఆర్.నిర్మల, ఎల్.మంజుల సీనియర్స్, జూనియర్స్ విద్యార్థులతో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి డి.వెంకటేశ్వరమ్మ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

వేంపల్లె : స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో గ్రంథాలయ రూపు రేఖలపై చిత్రలేఖన పోటీలను విద్యార్థులకు నిర్వహించామని వైస్ ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ అధిపతి పొట్లన్నగారి మాధవరావు మాట్లాడారు. కార్యక్రమంలో చరిత్ర శాఖా అధ్యాపకులు బాలకొండ గంగాధర్, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ నాగలక్ష్మిదేవి, కామర్స్ అధ్యాపకురాలు డాక్టర్ మల్లేశ్వరమ్మ, రేష్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు పరీక్షలతో కేన్సర్ నుంచి రక్ష

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ముందస్తు పరీక్షలు చేయించుకోవడం వల్ల కేన్సర్ నుంచి రక్షణ పొందవచ్చుని వైయంఆర్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి హిమబిందు అన్నారు. టి.బి.రోడ్డు పరిధిలోని వార్డులలో మంగళవారం ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా వైయంఆర్ కాలనీ 5వ వార్డు కౌన్సిలర్ మురళీధర్ ఇంటికెళ్లి అందరికీ క్యాన్సర్ పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిఓ యం.సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు మల్లేశ్వరమ్మ, సునీత, అశాలు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE I ADDL DISTRICT JUDGE, KADAPA

G.O.P.No. 58/2024

Konduru Chandra Surya Raju, minor aged about 12 years, minors being rep by his natural guardian father namely Konduru Subbarama Raju. ...Petitioner

Vs

NIL. ...Respondents

GENERAL NOTICE

పై దావాలోని పిటిషనర్ అయిన కొండూరు చంద్ర సూర్యరాజు మైనర్ పేరు మీద ఉన్న ఈ క్రింది షెడ్యూల్ దాఖల ఆస్తిని, కె.చంద్ర సూర్యరాజు, నాచురల్ గార్డియన్ అయిన తండ్రి కె.సుబ్బరామరాజు ఈ క్రింది షెడ్యూల్ దాఖల ఆస్తిని అమ్ముటకు కోర్టు పర్మిషన్ కోరుచూ పై కోర్టులో పై G.O.P.No.58/24 దాఖలు చేసి ఉన్నాడు. సదరు ఆస్తిని పిటిషనర్ అమ్ముటకు ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యడల పై కోర్టులో 9.12.2024న వాయిదా వున్నది. కావున 9.12.2024న ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో స్వయముగా కాని, లేదా వకీలు ద్వారా కాని హాజర్రై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE

Kadapa District, Kadapa Urban Sub-District, within the limits of Municipal Corporation, Kadapa, Near Central Jail, Sainik Nagar, in the village fields of Chinnachowk, in Circar Punji D.No. 1044/1, 1044/2, 1044/3, 1044/4, Circar Punji D.No. 1045/1, 1045/2, 1045/3, 1045/4, Circar Punji D.No. 1060/1, 1060/2, Out of the above survey Nos. in Plot No.93 in an extent of Ac.0.02 cents out Ac.0.04cents or 0.008 Hectors bounded by East: site in Plot No.92
West: Remaining site in an extent of Ac.0.02cents of T. Surendra, North: Madras Raod, South: Site in Plot No. 100
Measuring
East-West: 161/2 feet or 5.03meters, North-South: 52.8 feet or 16.09 meters
Along with all other easementary rights for ingress and egress to the above said property on the northerside.

//By Order of Court//

M.SAI NIRANJAN BABU
M. SAI VAMSI KRISHNA
Advocates, Kadapa.

IN THE COURT OF THE HON'BLE 2ND ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA

O.S.NO: 68 OF 2024

GUMMALA PRASAD REDDY, Son of Venkata Subba Reddy, cultivation, residing at Door No: 9/104, Mattavari Street, Chennur Village & Mandal, Kadapa District. ...Plaintiff

Vs

POCHAMREDDY JAGAN MOHAN REDDY, Son of P.Subba Reddy, working as teacher, Residing at Flat No: 403-B, Ram Sai apartment, Rajeswari Colony, Proddatur town. ...Defendant

SUMMONS TO DEFENDANT UNDER ORDER 5 RULE 1 & 5 C.P.C

Where as the Plaintiff herein filed the suit against you being Defendant for recovery of debt due under Suit Pronote and the said suit stand posted on 26-11-2024 for your appearance therefore you being the Defendant here by instructed to appear before the Hon'ble court on 26-11- 2024 at 10-30 A.M sharp personally or through an Advocate, failing which the matter will be decide as Ex-parte.

//By Order of the Hon'ble Court//

S.MD.KHALEEL GHOUSE & ABBAS KHAN
Advocates for Plaintiff

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

O.S.No. 531/2020

ఇడమడక రామాంజనేయులు, S/o రామయ్య, హిందూ, 52 సం॥లు, వ్యాపారం, డోర్‌నెం.8/573, గిడ్డంగివీధి, ప్రొద్దుటూరు. ...వాది

Vs

యెన్నం విజయలక్ష్మి, W/o రామమోహన్‌రెడ్డి, హిందూ, 45 సం॥లు, కొర్రపాడు గ్రామం, రాజుపాళెం మండలం, ప్రస్తుతం ఫ్లాట్ నెం.201, రాఘవేంద్ర టవర్స్, ఎపిహెచ్‌బి కాలని, ప్రొద్దుటూరు. ...ప్రతివాది

సమను&నోటీసు

పై నెంబరు దావాను వాది దావా మొత్తం వగైరాలు రాకోరి మరియు పిటిషన్ షెడ్యూలు దాఖల ఆస్తులను తీర్పుకు ముందు జప్తీ చేయలాగున I.A.No.776/2020వ పిటిషన్‌ను రెస్పాండెంట్ ప్రతివాది అయిన నీ పైన దాఖలు చేసి వున్నారు. అట్టి దావా, పిటిషన్‌పై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 17.12.2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు స్వయంగా కానీ, లాయరు గారి ద్వారా కానీ హాజర్రై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 17.12.2024

//By Order of the Court//

ఎన్.వి.వరప్రసాద్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

రాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు

H.M.O.P.No. 152/2023

నారుపల్లి రామభూపాల్‌రెడ్డి, S/o వెంకట నారపురెడ్డి, వయస్సు 28 సం॥లు, వ్యవసాయం వలన జీవనం, R/o. D.No. 1/223, 1వ వార్డు, మదిరేపల్లి గ్రామం, దువ్వూరు మండలం, కడప జిల్లా. ...పిటీషనరు

Vs

నారుపల్లి వెంకటలక్ష్మి, W/o ఆర్.రామభూపాల్‌రెడ్డి, D/o యనమల క్రిష్ణరెడ్డి, వయస్సు 25 సం॥లు, వ్యవసాయం వలన జీవనం, R/o క్రిష్ణంపల్లి గ్రామం, దువ్వూరు మండలం, కడప జిల్లా. ...రెస్పాండెంట్

నోటీసు

పై నెంబరులోని పిటీషనరు, పై రెస్పాండెంట్ అయిన నీ పై విడాకులు కోరి పై కోర్టుయందు H.M.O.P. ని దాఖలు చేసిఉన్నాడు. అట్టి HMOP యందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 26.11.2024వ తేదీన ఉదయం 10.30లకు హాజరు కావలయును. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

K.SREENIVASULU
Advocate

శ్రీరాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రొద్దుటూరు

Creditor I.P.No. 55/2024

సగిలి నాగిరెడ్డి, S/o చిన్న సుబ్బిరెడ్డి, వయస్సు 51 సం॥రాలు, వ్యవసాయం పట్ల జీవనం, R/o.D.No.7/58, సి.వెంకటాపురం గ్రామం, యర్రగుంట్ల మండలము, కడప జిల్లా. ...పిటీషనర్/క్రెడిటార్

Vs

1. కంచర్ల ఇంద్రాని, వయస్సు 39 సం॥రాలు, W/o శ్రీనివాసులు, R/at.D.No.1-427-1-5, బొల్లవరం, ప్రొద్దుటూరు-516360, కడప జిల్లా.
2. మెట్టుపల్లె సురేంద్రనాథ్ రెడ్డి, S/o గోవిందరెడ్డి, వయస్సు 46 సం॥రాలు, వృత్తి న్యాయవాది, డోర్‌నెం. 2/822-1, బ్రాకాపేట స్ట్రీట్, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.

...రెస్పాండెంట్స్

నోటీసు

పై నెంబరులోని పిటీషనరు రెస్పాండెంట్స్ అయిన నీ పైన 15.04.2024వ నాటి డాక్యుమెంట్‌ను రద్దు కోరి పై క్రెడిటార్ ఐ.పి.ని దాఖలు చేసి ఉన్నాడు. అట్టి ఐ.పి యందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 11.12.2024వ తేదీన ఉదయం 10.30 నిమిషములకు హాజరు కావలెయును. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

R.M.PRASAD, B.Com.,B.L.,
Advocate
PRODDATUR.